## 17న పాలిసెట్ పరీక్ష

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పాలిటెక్నిక్ కళాశాలల్లో 2023-2024 సంవత్సరానికి ప్రవేశాల కోసం మే 17న (బుధవారం ) పాలిసెట్ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 : 30 వరకు నిర్వహించనున్నట్లు పాలీసెట్ జిల్లా సమన్వయకర్త మరియు ప్రిన్సిపాల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్,వికారాబాద్ ఎం.పరమేశ్వర్ తెలిపారు.పాలీసెట్ ప్రవేశ పరీక్ష వికారాబాద్ పట్టణంలో 3 కేంద్రాల్లో నిర్వహిచబడుతుందని ఈ పరీక్షకు మొత్తం అభ్యర్థులు 1500,అందులో 300అభ్యర్థులు తెలంగాణ సాంఘిక గురుకుల మహిళా కళాశాల,కొత్తగడి,600 అభ్యర్థులు భృంగి ఇంటర్నేషనల్ స్కూల్, ఎన్నెపల్లి,600 అభ్యర్థులు శ్రీ అనంత పద్మనాభ డిగ్రీ కళాశాల,హాజరుకానున్నారు.అభ్యర్థులు అందరూ పరీక్ష సమయం కంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ఉదయం 11 గంటల తరువాత ఒక నిమిషం అలస్యంగా వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదుని అభ్యర్థులు అందరూ హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకొని,పెన్నులు,పెన్సిలు,ఎరిజర్లు వెంట తీసుకొని పరీక్షకు నిర్ణీత సమయంలో హాజరుకావాలని పాలీసెట్ జిల్లా సమన్వయకర్త తెలియజేశారు.

రంగారెడ్డి । వికారాబాద్ । మేడ్చల్
వార్త

## నేడే కర్ణాటక ఎన్నికల ఫలితాలు

**-తెలంగాణ వ్యాప్తంగా పలు పార్టీల్లో ఉత్కంఠ**

**-ఎన్నికల ఫలాతాలపై పలు హోటల్లు,బార్లల్లో లైవ్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల ఫలితాలు నేడే ప్రకటించనున్నదున తెలంగాణ వ్యాప్తంగా ప్రధాన అధికార బిఆర్ఎస్ పార్టీతో పాటు కాంగ్రెస్,బిజెపి ఇతర రాజకీయ పార్టీల్లో తీవ్ర ఉత్కంట కొనసాగుతుంది.శనివారం 13వ తేది ఉదయం నుంచే కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఎప్పటికప్పుడు అందించడానికి ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా,సోషల్ మీడియా ప్రచార సాధనాలు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు.గత నెల రోజులుగా ఉత్కంట బరితంగా బిజెపి,కాంగ్రెస్ పార్టీలతో పాటు జెడిఎస్ పార్టీ కూడ తమ అభ్యర్థుల గెలుపుకోసం ఎన్నికల ప్రచారాన్ని ప్రధాన పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల్లో పోటాపోటీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన సంగతి పాఠకులకు తెలిసిందే.జాతీయ పార్టీలు బిజెపి పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతో పాటు కేంద్ర మంత్రులు,తెలంగాణకు చెందిన బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు తమ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు.ఇక కాంగ్రెస్ నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మాల్లికార్జున్ కార్గె,సోనీయా గాంధీ,ప్రియాంక గాంధీ,రాహుల్ గాంధీ,తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థుల గెలుపుకోసం పోలాపోటీగా ప్రచారం నిర్వహించి ఎవరికి వారు తమ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కన్నడ ప్రజలతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలకు పిలుపునిచ్చారు.ఇదాలా ఉండగా కర్ణాటక ఎన్నికల ఫలితాలపై పలు ఎగ్జిట్‌పోల్ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ,మరి కొన్ని ఎగ్జిట్‌పోల్స్ బిజెపికి అనుకూలంగా ప్రకటించడంతో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ ఎన్నికల ఫలితాలపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.కాగా ఫలితాలపై నగరంలో పలు హోటల్లు,బార్లలో ప్రత్యేక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేసుకున్నాయి.

## ఎలాంటి టెర్రరిస్టల ట్రైనింగ్ లేదు : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** కొన్ని న్యూస్ ఛానల్స్ మరియు సామాజిక మధ్యమాలలో అనంతగిరి అడువులలో టెర్రరిస్ట్‌లకు ట్రైనింగ్ అని వచ్చిన కథనలలో ఎలాంటి నిజం లేదని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....వికారాబాద్ పట్టణం హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నందున చాలా మంది పర్యటకులు అనంతగిరికి వస్తుపోతు ఉంటారని పర్యటకుల సంరక్షణ నిమిత్తం అనంతగిరిలో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని చెక్‌పోస్టులు,వెహికిల్ చెకింక్,డ్రంక్ అండ్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసి వచ్చేపోయే వాహనాలపైనా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు అనంతగిరి గుట్ట పరిసర ప్రాంతాలలోని కాలనీలలో తరచుగా కార్డన్ ,సర్చ్‌లు మరియు నాకాబందీలు ఏర్పాటు చేసి అనంతగిరి పరిసర ప్రాంతాలలో కొత్త వ్యక్తులు రాకపోకలపైన ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని అనంతగిరికి వచ్చే పర్యటకుల రక్షణ మరియు అనంతగిరికి వచ్చిపోయే వారిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా అవాస్తవం అయిన విషయాలను నమ్మి బయాందోళనలకు గురికావద్దని జిల్లా ప్రజల శాంతిభద్రతల సంరక్షణలో జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ ముందు వరసలో ఉంటుంది అనే విషయాన్ని జిల్లా ప్రజలు గ్రహించాలని దయచేసి ఎవ్వరూ కూడా దుష్ప్రచారం చేసి ప్రచారం ప్రజలలో ఆందోళనలను కలిగించవద్దు అని ఇట్టి విషయాలపైన ఏమైనా సాక్ష్యదారాలు ఉన్నట్లు అయితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీకోటిరెడ్డి తెలిపారు.

# ఆరోగ్య ప్రధాయిని తాటిముంజలు

**-వేసవిలో చల్లదనం...చవకగా దొరికే ఆరోగ్య ప్రధాయిని**

**-తాటిముంజల ఎగుమతుల్లో కుల్కచర్ల మండలం టాప్**

**-వేసవిలో విరివిగా ఉపాధి పొందుతున్న అంతారం గ్రామం**


తాజా తాటి ముంజలు


అంతారంలో కాయల నుండి ముంజలు తీస్తున్న యువకులు,చిన్నారులు

**కుల్కచర్ల మే12 ప్రభాతవార్త :** వేసవిలో దొరికే తాటి ముంజల్లో ఎన్నో పోషక విలువలు ఉంటాయి.ఇవి కుల్కచర్ల మండలంతో పాటు అంతారం గ్రామంలో విరివిగా లభిస్తాయి.తాటి చెట్లకు కాసే ఈ పళ్ల వేసవిలో ప్రకృతి సహజసిద్ధంగా దొరికే ముఖ్యమైన పండ్లలో అతి చవకగా లభించేవి తాటిముంజలే.ఇవి చూడటానికి జెల్లీలా పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా ఉంటాయి.లోపలిభాగంలో నీటితో నిండి తినడానికి తియ్యగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా ఉంటాయి.

**వేసవిలో చల్లదనం :** వేసవికాలంలో చల్లదనం కోసం తాటిముంజలు తినడానికి చాలా మంది ఇష్టబదుతుంటారు.ఈ పండులో తక్కువ మొత్తంలో క్యాలరీలు,ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన ఎనర్జీ ఉంటాయి.కొంతమందికి ఎండాకాలంలో వేడికి ముఖంపై,శరీరంపై చెమటకాయలు వస్తుంటాయి.తాటి ముంజలు తినడంవల్ల శరీరం చల్లబడి వీటినుండి ఉపశమనం పొందేందుకు దోహదపడతాయి.ఎండలో ఎన్ని నీళ్లు తాగినా దప్పిక తీరదు. ముంజలలో నీటి శాతం ఎక్కువ ఉండడం వల్ల దప్పిక సమస్య నుండి రక్షించుకోవచ్చు.ఇవి చల్లదనానికే కాకుండా గుజ్జుగా చేసి (మిక్సి పట్టుకుని)ముఖంపై మాస్క్‌లా వేసుకుంటే కావాల్సిన తేమను అందించి చర్మం ప్రకాశవంతమవుతుంది.ఈ పండ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ రోగాలకు దూరంగా ఉంచుతూ శరీరానికి కావాల్సిన గ్లూకోస్ స్థాయిని పెంచి శరీరానికి కావాల్సిన మినరల్స్,న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలన్స్ చేయడంలో కూడా ముంజలు కీలక పాత్ర పోశిస్థాయి.

**తాటిముంజలు ఉపయోగాలు :** తాటి ముంజలు లింగబేదం లేకుండా అందరికి సమాన ఆరోగ్యాలు పంచుతుంది.ముఖ్యంగా గర్భిణులకు జీర్ణ వ్యవస్థ బలోపేతమవడమే కాకుండా ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం,ఎసిడిటి లాంటి సమస్యలను నివారిస్తుంది.వీటిలో మానవ శరీరానికి అవసరమైన ఎ,బి,సి విటమిన్లు,ఐరన్,జింక్,ఫాస్పరస్,పొటాషియం,వంటివి పుష్కలంగా ఉంటాయి.అదిక మొత్తంలో నీరు ఉండటం వల్ల శరీర బరువును తగ్గించడంలో ఎంతగానో తోడ్పడతాయి.చికెన్‌ఫాక్స్‌తో భాదపడే వారికి దురద నుండి ఉపశమనం కలిగించి శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.ముంజలలో ఉండే పొటాశియం వల్ల కాలేయ సంబంద వ్యాదులు తొలుగుతాయి.అలసట,వికారం నుండి రక్షిస్థాయి.

**పొట్టుతో తినడమే ఉత్తమం :** చాలామంది ముంజలను పైపొట్టు ను తీసివేసి లోపలి పండును మాత్రమే తింటుంటారు.కాని ఆ పొట్టులోనే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి.అనారోగ్యంతో భాదపడుతున్న వారికి ఇవి చాలా అవసరం.పొట్టుతో తినడం వల్ల శరీరానికి రెట్టింపు చల్లదనం అందుతుంది.

**తాటి ముంజలకు కేరాఫ్ అడ్రస్ అంతారం గ్రామం**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు ఇప్పపల్లి, తిర్మలాపూర్,అంతారం గ్రామాల్లో విరివిగా లభిస్థాయి.ముఖ్యంగా అంతారం గ్రామం పేరెన్నికగన్నది.ఇక్కడ ఎండాకాలంలో దొరికే తాటి ముంజలు మహబూబ్‌నగర్,షాద్‌నగర్ ,హైదరాబాద్, తాండూరు,వికారాబాద్ నుండి అంతారం గ్రామానికి వచ్చి కొనుగోలు చేసుకుని వెలుతుంటారు.కొందరు గ్రామ యువకులు నేరుగా దూర ప్రాంతాలకు తీసుకువెళ్లి విక్రయిస్తుంటారు.తాటి ముంజల సీజన్లో అంతారం గ్రామం పండగ వాతావరణం సంత రించుకుంటుంది.యువకులు,వృద్దులు,మహిళలు,వేసవి సెలవులు కాబట్టి పిల్లలు సైతం రోజువారి ఉపాది పొందు తుంటారు. కొనుగోలు దారులు అమ్మకందారులతో సీజన్ మొత్తం ఆహ్లదంగా ఉంటూ, ఆర్ధికంగా లబ్దిపొందుతుంటారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనులను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్‌సనారాయణరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపట్టిన పనులను మే మాసాంతం వరకు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రావరం టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రాధాన్యత పనులైన ప్రతి గ్రామానికి రెండు కిలో మీటర్ల కొత్త రోడ్ల నిర్మాణం చెరువుల కింద కాలువల నిర్మాణ పనులు ,బృహత్ పల్లె ప్రకృతి వనాలు,మీని పల్లె ప్రకృతివనాల పనుల పురోగతిపై తహసీల్దార్లు,ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ఏపిఓలు,టెక్నికల్ అసిస్టెంట్‌లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిన పనులను లక్ష్యం మేరకు సకాలంలో పూర్తి చేయాలన్నారు.అసంపూర్తిగా ఉన్న ఇరిగేషన్ కాలువల పనులను వర్షాకాలానికి ముందుపూర్తి చేసేందుకు మనసుపెట్టి పనిచేయాలన్నారు.నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తికాకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పనులన్నీ నాణ్యతతో చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటివరకు కొన్ని మండలాలలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు,మినీ పల్లె ప్రకృతి వనాలకు అవసరమైన స్థలాలు కేటాయించబడలేదని,వచ్చే హరితహారంలో మొక్కలు నాటేందుకు వెంటనే అణువైన స్థలాలను కేటాయించాలని ఆదేశించారు.తహసీల్దారు ,ఎంపిడివోలు ,ఎపివోలు సంయుక్తంగా వెళ్లి స్థలాలను పరిశీలించాలని సూచించారు.వచ్చే మంగళవారం వరకు స్థలాల గుర్తింపు కేటాయింపు పనులు పూర్తి కావాలని ఆదేశించారు.ఈ సమావేవంలో డిఆర్డివో కృష్ణన్,ఇరిగేషన్ శాఖ ఏఈలు,డిఈలు ,ఈఈలు, తహసీల్దారులు,ఏపివోలు,టెక్నికల్ అసిస్టెంట్లు ,తదితరులు పాల్గొన్నారు.

**మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత : ఎంపిపిఓ మధుసూదనాచారి**


నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

**కడ్తాల్,మే 12 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ద్వారా ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ గ్రామ పంచాయతీ నర్సరీని ఎంపిఓ మదుసూదనాచారి స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. 2023వ సంవత్సరంలో చేపట్టబోయే తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో వీలైనంత ఎక్కువ మేరకు మొక్కలు నాటాలని అందుకు నర్సరీలలో మొక్కలు సిద్ధంచేయాలని సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు పదివేల మొక్కల చొప్పున కడ్తాల్ మండలంలో సుమారు రెండున్నర లక్షల మొక్కలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజులలో తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె ప్రకృతివనం,ఎవెన్యూ ప్లాంటేషన్, బండ్ ప్లాంటేషన్, కమ్యూనిటి ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటనున్నట్లు అదేవిధంగా ప్రతి ఇంటికి మొక్కలు అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్షలతో రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

**కీసర,మే12,ప్రభాతవార్త:** పాతకక్షలతో రియల్ ఎస్టేట్ వ్యాపారిని దారుణంగా హత్య చేసిన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట ఔరంగపూర్‌కు చెందిన అశోక్ (50) నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌టిసి కాలనీలో నివాసం ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు.కాగా గురువారం రాత్రి నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో కూర్చున్న అశోక్‌పై దారుణంగా కత్తులలో,ఇనుప రాడ్లతో దాడి చేశారు.చుట్టు ప్రక్కల జనం ఒక్కసారిగా కేకలు వేయగా నలుగురు వ్యక్తులు నంబర్ ప్లేట్ లేని కారులో అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడ్డ అశోక్‌ను కుటుంబ సభ్యులు,స్దానికులు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మల్కాజిగిరి డిసిపి జానకి,ఏసిపి వెంకట్‌రెడ్డి సంఘటనా స్దలాన్ని పరిశీలించారు.ఘటనా స్దలాన్ని పరిశీలించిన పోలీసులు పాత కక్షలే హత్యకు కారణమై ఉంటాయని భావిస్తున్నారు. కాగా 2019లో జరిగిని నారాయణపేట జిల్లా ఔరంగాపూర్ గ్రామ సర్పంచ్ హత్య కేసులో అశోక్ నిందితుడిగా ఉన్నాడు.అశోక్‌పై 2021లో కూడా దాడి జరుగగా అప్పుడు తప్పించుకున్నాడని భూ సంబంద లావాదేవీలే హత్యకు కారణమని పోలీసులు తెలిపారు.గతంలో దాడి చేసిన ఆంజనేయులు,విజయ్‌కుమార్‌గా అనుమానిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.రెండు రోజుల్లో కాలనీలో రిక్కి నిర్వహించి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నిందితులను పట్టుకునేందుకు టీమ్‌లను రంగంలోకి దింపి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 57వ రోజుకు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్


సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మాట్లాడుతున్న భూబాధితులు

**షాబాద్, మే 12. ప్రభాతవార్త :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 57వ రోజు శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం వెంకటాపురం చౌరస్తా నుంచి రామానుజపురం మీదుగా చేవెళ్ల నియోజకవర్గం మద్దూర్‌లోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా పీసీసీ జనరల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, భీంభరత్, రాచమల్ల సిద్దేశ్వర్, సున్నపు వసంతం, దర్శన్, షాబాద్ మండల అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మద్దూర్ గ్రామంలో మధుసూదన్‌రెడ్డి, బీంభరత్, చంద్రశేఖర్ యాదవుల ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. హైతాబాద్ గ్రామానికి భట్టి విక్రమార్క పాదయాత్ర చేరుకున్న సందర్భంగా రాచమల్ల సిద్దేశ్వర్ భారీ గజమాలతో వెల్కమ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని భట్టి ఆవిష్కరణ చేసి అక్కడ ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత పాదయాత్రగా వస్తుండగా కోరి తెచ్చుకున్న తెలంగాణలో మా భూములను రక్షణ లేకుండా పోతుంది. భూసేకరణ పేరుతో ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు మమ్మల్ని నిట్టనిలువునా ముంచుతున్నారు. మా బతుకులకు భరోసా లేదంటూ....చందన్‌వెల్లి, హైతాబాద్ గ్రామాల ప్రజలు గుడిసె శోభ, వడ్ల భాగ్యమ్మ,పెంటమ్మ, తలారి లక్ష్మమ్మ, అంజమ్మ, కొత్త చంద్రయ్య, అప్పలి అనంతయ్య, మాల బుజ్జి, నరసయ్య తదితరులు కన్నీరు పెట్టుకుంటూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వద్ద మొరపెట్టుకున్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ తల్లి....మేము ఆత్మ గౌరవంతో బతకాలని 2వేల ఎకరాల భూములు పంచింది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.... ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రూ.2వేల ఎకరాల భూములు బలవంతంగా గుంజుకుంది. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం మాకు పరిహారం కూడా ఇవ్వలేదు. అన్నింటికి మించి భూసేకరణ సమయంలో మాకు 5ఎకరాలు ఉంటే... అందులో రెండు ఎకరాలకు మాత్రమే పరిహారం ఇచ్చి....మిగిలిన మూడు ఎకరాల పరిహారాన్ని టీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారు. మాకు మాత్రం 5ఎకరాలకు పరిహారం ఇచ్చినట్లు రికార్డులు పంపించారు. మొత్తంగా అందరికి ఇలానే దోపిడి చేశారు. ఇందులో నాటి మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, సహా స్థానిక సర్పంచ్ అందరూ బాధ్యులే మార్కెట్‌లో సుమారు ఎకరానికి 4కోట్ల రూపాయాలు విలువ చేసే భూమికి మాకు ఇచ్చింది కేవలం రూ.9లక్షలు మాత్రమే మా కు ఎలాగైన న్యాయం చేయాలంటూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు బాధితులు విజ్ఞప్తి చేశారు.బాధితులు చెప్పిందంతా విన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... నాటి కాంగ్రెస్ పార్టీ, ఇందిరమ్మ ఎంతో ముందు చూపుతో పేదలకు, దళితులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు భూములు పంచింది. ఇప్పుడు ఆ భూముల విలువ ఎంతో పెరిగింది. ఎకరాకు రూ. 4వేల కోట్లు అంటే మొత్తం 20వేల ఎకరాలు రూ.80 వేల కోట్లు...ఇంత విలువైన భూములను, ఆస్తులను మనం కాపాడుకోవాలి...మీకు అండగా కాంగ్రెస్ పార్టీ, సీఎల్పీ నాయకుడినేను మీకు అండగా ఉంటామన్నారు. మీ కొరకు మేమంతా ఉద్యమిస్తామని,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మన భూములను కాపాడుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితులు రావడం అత్యంత దురదృష్టకరమన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా చర్యలు

**- కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి -కలెక్టరేట్‌లో జరిగిన నియోజకవర్గ సమీక్షా సమావేశం -పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్**


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో మేడ్చల్ నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు, మేయర్లు, చైర్మన్లు, అధికారులు,తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 12, ప్రభాతవార్త** మేడ్చల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని, అభివృద్ధి పనుల పూర్తిపై ప్రత్యేక శ్రద్ద చూపాలని మేడ్చల్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి మున్సిపల్ మేయర్లు, చైర్మన్లు, కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ది పథంలో రాణించటానికి నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు తమ విధులు మరింత ఉత్సాహంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్తుందని, మరింత ముందుకు వెళ్లటానికి అధికారులు ఉత్సాహంతో విధులు నిర్వహించాలన్నారు. నిధులకు ఏమాత్రం కొరతలేదని, చేపట్టాల్సిన పనులను సకాలంలో పూర్తి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అన్నారు. మున్సిపాల్టీల్లో జరుగుతున్న పనులపై ఆయా మేయర్లు, చైర్మన్లు, కమిషనర్లు తహసీల్దార్లతో సమీక్షించి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆయా మున్సిపాల్టీలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రహదారులు, వేజ్,నాన్‌వేజ్ మార్కెట్లు, వైకుంఠదామాలు, డంపింగ్‌యార్డులు, ధోభీఘాట్స్, స్టేడియంలు అన్ని రకాల సౌకర్యాలు కల్పించటం జరుగుతుందన్నారు. నిధుల మంజూరు కోసం కృషి చేస్తామని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ సంబంధించి పెండింగ్‌లో ఉండకుండ చెక్కుల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు కూడ ప్రారంభించటానికి సిద్దంగ ఉంచాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న సిఎం కప్ 2023 పూర్తి స్థాయిలో సమీక్షించి అన్ని రకాలుగ ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్లను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గానికి మంచి పేరు తీసుకరావటానికి అధికారులు బాద్యతతో పనులు చేపట్టాలని, ప్రజలకు సేవలు అందించటానికి, అభివృద్ది పనులు చేపట్టటానికి కృషి చేయాలని మంత్రి మల్లారెడ్డి సూచించారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో మంచి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రభుత్వం నుంచి చేపట్టె ప్రతి కార్యక్రమం ఇక్కడి నుంచే ఆరంభం కావటం విజయవంతం అవుతుండటం సంతోషకరమని అన్నారు. మంత్రి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకవచ్చి కృషి చేస్తున్నారని జిల్లా అధికార యంత్రాంగ నిరంతరం సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దీనిలో మేయర్లు, చైర్‌పర్సన్‌లు, పలువురు ప్రజాప్రతినిధులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోగ పరిష్కరించే విధంగ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యా నాయక్, ఆర్డీవో మల్లయ్య, ఆర్‌అండ్‌బి అధికారి శ్రీనివాస్‌మూర్తి, ఈఈపిఆర్ రాంమోహన్, వివిధ శాఖల అధికారులు, మేయర్లు, చైర్మన్లు, కమిషనర్లు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవినాయకుని విగ్రహ పునఃప్రతిష్ట

**-లక్ష్మాపూర్ శ్రీహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు..పాల్గొన్న భక్తజనం**

**శామీర్‌పేట, మే 12, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆలయం ప్రాంగణంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో రెండవ రోజున వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగ జరిగాయి. భారీ సంఖ్యలో భక్తజనం పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 9గంటల నుంచి హోమం, మంటపారాధన 10.15నిమిషాలకు వేదపండితులు మంత్రోఛ్చారణ మధ్య యంత్ర ప్రతిష్ట, వినాయకుని విగ్రహం పునప్రతిష్ట, ధ్వజస్థంభం ప్రతిష్టా మహోత్సవాలు కన్నుకల పండుగగా నిర్వహించారు. ఈ ఆలయంలో వైధిక నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో క్యాతం మధుకృష్ణ-కవిత దంపతులు, రాఘవేందర్-కరుణ దంపతులు హోమం కార్యక్రమంలో కూర్చున్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, ఉపసర్పంచు వైద్యనాథ్, ఆలయ ఇన్‌చార్జి పవన్ కుమార్, వార్డుసభ్యులు సురేశ్, శివాలయం కమిటీ చైర్మన్ వీరేశంగుప్తా, మండల ఆర్య వైశ్య సంఘం మాజీ చైర్మన్ జి.శ్రీనివాస్‌గుప్తా, నాయకులు బండి జగన్నాదం, ఎం.సత్య నారాయణ, జహంగీర్, ఎం.శ్రీశైలం, కీసరి నర్సింలు, చిత్తయ్యగౌడ్, గౌటె శ్రీనివాస్, ఎల్ అరుణ్, దప్పు రతన్, ఆలయ పూజారి టి.రమేశ్, ఎన్.ఉపేందర్‌రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మాపూర్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీ వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగ జరిగిన పూజా కార్యక్రమాలు,పాల్గొన్న సర్పంచు సింగం అంజనేయులు, తదితరులు

# నత్తనడకన హైవే పనులు

**-తొండుపల్లి వద్ద గంటల తరబడి ట్రాఫిక్ జామ్**

**- కొండా పరమేష్ గౌడ్**



జాతీయ రహదారిని పరిశీలిస్తున్న దృశ్యం

**శంషాబాద్ మే12,ప్రభాతవార్త :**
హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వద్ద గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతున్న పోలీసులు కానీ కాంట్రాక్టర్లు కానీ నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని శంషాబాద్ తెలంగాణ జాగృతి కన్వీనర్ కొండ పరమేష్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు.కిషన్ గౌడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండా సుదర్శన్ గౌడ్,దొడ్డే పెంటయ్యలతో కలిసి శుక్రవారం జాతీయ రహదారిని పరిశీలించారు.ఓవైపు సర్వీస్ రోడ్డు పూర్తి చేయకుండా మరోవైపు ఉన్న గుంతలను కూడా పూడ్చి వేయకుండా బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నేషనల్ హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారని పరమేష్ ఆందోళన వ్యక్తం చేశారు.నిర్మాణ పనులు కూడా నతనడకన నడుస్తున్నాయని వెంటనే పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ రహదారిపై ప్రయాణించే వేలాది మందితో పాటు స్థానికంగా ఉండే వందలాది మంది కూడా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.నేషనల్ హైవే అథారిటీ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోని పక్షంలో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## స్వర్గదామంలో సౌకర్యాలు కల్పిస్తాం

**-కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



శ్వశాన వాటికలో సౌకర్యాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

**శంషాబాద్ మే12,ప్రభాతవార్త :**
స్వర్గదామాలలో సౌకర్యాలు కల్పించడానికి సహకరిస్తామని జిహెచ్ఎంసి బిజెపి విప్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శంషాబాద్ పట్టణంలోని రాళ్ల గూడ వద్ద శ్మశాన వాటికలో సౌకర్యాల పరిశీలన కోసం శుక్రవారం ఆయన పరిశీలించారు.స్వర్గధామాలలో కనీస వసతులు ఏర్పాటు చేయడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇక్కడికి వచ్చే వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు స్థానిక బిజెపి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,రాజిరెడ్డి, సంఘం ప్రముఖులు రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణా రెడ్డి,నవారు కళ్యాణ్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శివారెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## 14న పండుగ సాయన్న విగ్రహావిష్కరణ

**-మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మేకం రాజు**

**నందిగామ మే12,ప్రభాతవార్త :**
అవినీతి,దోపిడి నిజాం నిరంకుశ పెత్తందారి పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన పాలమూరు ,విప్లవ యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బహుజనులు,ముదిరాజ్‌లు ఉప్పెనలా తరలిరావాలని నందిగామ మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు మేకం రాజు ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 14న షాద్‌నగర్ పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట ఆదివారం ఉదయం పండుగ సాయన్న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు.అనంతరం షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల వద్ద సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ముదిరాజ్ ప్రజాప్రతినిధులు,మేధావులు,రాజకీయ పార్టీల శ్రేణులు హాజరైయ్యే ఈ కార్యక్రమానికి సబండ వర్గాల వారు ముదిరాజ్‌లు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చేగూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎం.విఠల్,సర్పంచ్ ఎం.సంతోష,విఠల్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నిస్వార్థ సేవలకు ప్రతిరూపాలు నర్సులు

**-మహేంద్ర కుమార్‌రెడ్డి**



నర్సులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**కందుకూరు, మే 12, ప్రభాతవార్త:**
వైద్య రంగంలో నిస్వార్థ సేవలకు ప్రతి రూపాలుగా నర్సులు నిలుస్తారని లయన్స్ జిల్లా ఎలెక్ట్ వైస్ గవర్నర్ డా జి మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కందుకూరు లయన్స్‌క్లబ్ తరపున స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో విశేష సేవలు అందిస్తున్న నర్సులను వారిసేవలకు గుర్తింపుగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు రోగులకు సేవలు అందించడంలో నర్సుల పాత్ర అమోఘమైనదన్నారు. వైద్యరంగంలో వైద్యుడు, రోగి, నర్సు, ఔషదం అనే ఈ నాలుగు అంశాలు చికిత్సలో ప్రధానమైనవన్నారు. ప్రాథమిక వైద్యం, దీర్ఘకాలిక వైద్యం లో మానవాళి అరోగ్యానికి భరోసా కల్పించడంలో నర్సుల పాత్ర కీలకమైనదన్నారు. వారి సేవలకు వెలకట్టలేమని రోగులపట్ల నర్సులు చూపించే అనురాగం వలన రోగికి సగంరోగం నయమవుతుందన్నారు. ఈ సందర్భంగా కందుకూరు మండల వైద్యాధికారి డా రాధిక మాట్లాడుతు వైద్యరంగంలో నర్సుల పాత్ర అమోఘమైన దని వైద్యసేవలలో నర్సుల సహకారం లేకపోతే వైద్యం రంగం మనుగడ ప్రశ్నార్థకంగా ఉంటుందన్నారు. హస్పిటల్స్ నిర్వహన కష్టతరంగా ఉంటుందన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే ప్రపంచ నర్సుల దినోత్సవం నర్సుల విశిష్టతను చాటుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అసుపత్రులలో పనిచేస్తున్న నర్సులను అబినందిస్తు సన్మానాలు చేయడం వారికి అనందాన్ని ఉత్సాహన్ని కల్గిస్తుందని అదేవిదంగా వారి బాధ్యతలను మరింతగా పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు క్లాస్మెట్ క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి టి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

**జిల్లెడు చౌదరిగూడ, మే 12,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పిపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదిన లాల్‌పహాడ్ వద్దకు పాదయాత్ర చేరుకుంటుందని ఆయన పెర్కొన్నారు. 15వ తేదిన మండలంలోని లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్ట స్థల పరిశీలిన కార్యక్రమం ఉంటుందని అన్నారు. 16వ తేదిన చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామం మీదుగా జాకారం, గుంజల్‌పహాడ్ నుంచి నవాబ్‌పేట మండలానికి చేరుకుంటుందని ఆయన పెర్కొన్నారు. ఈ పాద యాత్ర కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామాలకు అనువుగా హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**కందుకూరు, మే 12, ప్రభాతవార్త:**
హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా పోలీస్‌స్టేషన్ యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం వలన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిదిలోని గ్రామాలకు అసౌకర్యంగా ఉంటుందని అయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలిగించేదిగా ఉటుందని ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మాసిటి ఏర్పాటుకోసం కందుకూరు, యాచారం, కడ్తాల మండలాల పరిదిలోని పలు గ్రామాలకు చెందిన భూములను సేకరించడం జరిగింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిని హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా సిటి ప్రాంతంలో శాంతి భద్రతలకు ప్రాదాన్యత కల్పిస్తు ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా ఫోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇది అన్ని గ్రామాలకు సమాన దూరంలో రవానాకు సౌలభ్యంగా ఉండే విదంగా ప్రజలకు అమోదయోగ్యంగా ఉండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని దానికి అనుగునంగా హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతుందని ప్రజలు అనుకున్నారు. ముందుగా కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామపరిదిలో ఏర్పాటు చేయడం వలన హైద్రాబాద్ గ్రీన్‌ఫార్మా కోసం భూములు కోల్పోయిన నగ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో ఉంటుందని అయా ప్రాంతాల ప్రజలు అశతో ఎదురు చూశారు. అయితే ఇటీవల జరుగుతున్న పరినామాలను పరిశీలిస్తే కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలీస్‌స్టేషన్ మేడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు అధిశగా అడుగులు వేస్తున్నట్లు త్వరలో పోలీస్‌స్టేషన్ ఏర్పటుకు తాత్కాలిక భవనాన్ని గుర్తించినట్లు తెలుస్తుందని ప్రజలు అసంతృప్తిని అందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఔషదనగరి కోసం కందుకూరు మండలం ముచ్చర్ల, శాయిరెడ్డిగూడ గ్రామాల భూములను తీసుకున్నారు. భూసేకరణ జరిగిన గ్రామాలను ఒకే పోలీస్‌స్టేషన్ పరిదిలోకి తీసుకోవాలనేది ప్రభుత్వ నిర్ణయంన ఈ గ్రామాల వారు మేడిపల్లి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలీస్‌స్టేషన్ కు వెల్లాలంటే సుమారుగా 40 కిలోమీటర్ల దూరం ప్రయానించాలి సరైన రవానా సౌకర్యాలు లేకపోవడం వలన నాలుగు బస్సులను మారవలసి వస్తుందని ఈ మార్గంలో రవానా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉంటాయని పొద్దున వెల్లిన వ్యక్తి సాయంత్రం అయినా ఇంటికి చేరుతారనే నమ్మకం లేకుండా ఉంటుందని అయా గ్రామాల ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఔషదనగరికోసం భూములు ఇచ్చి నష్టపోయిన ప్రజలకు పోలీసేస్టషన్ ఏర్పాటు గుదిబండగా మారిందని సమస్యవస్తే మూడు పోలీస్‌స్టేషన్‌లు (కడ్తాల, కందుకూరు, యాచారం) దాటి మేడిపల్లి కి వెల్లడం ఇబ్బంది కరంగా ఉంటుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిపాలనా సౌలభ్యంకోసం ఔషదగనరి ప్రాంతంలో కొత్తగా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయడం అహ్వానించదగ్గ విషయం అయినా అది ప్రజలకు ఇబ్బందులు కల్పించేదిగా ఉండకూడదని అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని లేదంటే పాత పోలీస్‌స్టేషన్ లనే కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ అదిపత్యం కోసం మెజారిటీగ్రామాల ప్రజలకు ఇబ్బంది కల్పించడం సరైందికాదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు ప్రజా ప్రతినిదులు స్పందించాలని అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా ఫార్మా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు జరిగేలా చొరవచూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సిఎం కప్ -2023 మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలు

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 12, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు సిఎం కప్ 2023 పేరుతో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం క్రీడా పోటీల విషయాన్ని తెలియజేశారు. మండల స్థాయిలో ఈ నెల 15నుంచి 17వరకు జరుగనున్నట్లు క్రీడలు అథ్లెటిక్ (మహిళలు-పురుషులు), ఫుట్‌బాల్ (పురుషులు), కబడ్డీ (మహిళలు-పురుషులు), ఖోఖో (మహిళలు-పురుషులు), వాలీబాల్ (మహిళలు-పురుషులు) మండల కమిటీ ఆధ్వర్యంలో పోటీలు జరుగనున్నట్లు, విజేతలకు మెరిట్ సర్టిఫికెట్ అందజేస్తారని అన్నారు. 15నుంచి 36సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు మహిళలు,పురుషులు పాల్గొనటానికి అర్హులని అన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల నిర్వాహణకు ప్రభుత్వం ప్రతి మండలానికి 15వేల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను 18వ తేదీన సాయంత్రం 5గంటలలోపు జిల్లా యువజన,క్రీడల అధికారి కార్యాలయంకు వివరాలను సమర్పించాలని ఆయన సూచించారు. మండల స్థాయి కమిటీలో ఎంపిపి చైర్మన్‌గా, జడ్పీటిసి సభ్యులుగా, ఎంపిడిఓ కన్వీనర్‌గా తహసీల్దార్, ఎంఇఓ, హెడ్‌మాస్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, ఫిజికల్ డైరెక్టర్, పిఇటి సభ్యులుగా ఉంటారని ఆయన వివరించారు. మండల స్థాయిలో గెలుపొందిన వారికి ఈ నెల 22వ తేదీ నుంచి 24వరకు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయిలో క్రీడా పోటీలు 11విభాగాల్లో నిర్వహించటం జరుగుతుందన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, కుస్తీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్ పోటీలు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్‌లో నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్‌పి అధికారి వైస్‌చైర్మన్‌గా, అడిషనల్ కలెక్టర్ కోవైస్‌చైర్మన్‌గా, డివైఎస్ఓ కన్వీనర్‌గా, జిల్లా ఒలంపిక్ అసోసిషియేషన్ ప్రసిడెంట్, కార్యదర్శి, మెంబర్‌గా, డిఇఓ, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, మెంబర్‌గా మున్సిపల్ కమిషనర్ మెంబర్‌గా ఉంటారని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందువారికి మెరిట్ సర్టిఫికెట్ తో పాటు పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందిస్తారని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 29వ తేదీ నుంచి 31వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు పంపటం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన మొదటి విజేతకు లక్ష రూపాయలు, రెండవ విజేతకు 75వేలు, మూడవ విజేతకు 50వేల రూపాయలు నగదు అందజేస్తారని ఆయన తెలిపారు. అదే విధంగ వ్యక్తిగత క్రీడలకు మొదటి విజేతకు 20వేలు, రెండవ విజేతలకు 15వేలు, మూడవ విజేతకు 10వేలు రూపాయల నగదు రూపంలో అందజేస్తారని అన్నారు. ఆసక్తి గల యువ క్రీడాకారులు సంబంధిత క్రీడల్లో పాల్గొనాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు. మండల, జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు వయసు ధృవీకరణ పత్రం 10వతరగతి మెమో లేదా ఆధార్ కార్డును తప్పనిసరిగా సంబంధిత అధికారులకు చూపించాల్సి ఉంటుందని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి బి.బలరామారావు సూచించారు.

## వ్యకాస పోరాట ఫలితంగానే ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు విడుదల : అంజయ్య

**యాచారం, మే 12 ప్రభాతవార్త**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే ఉపాధి హామీ కూలీలకు నాలుగు వారాల పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన ఆరు వారాల పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యల పరిష్కరించాలని ఈ నెల 8వ తేదీన ఎంపీడీవో కార్యాలయం ముందు చేసిన ధర్నా ఫలితంగా అధికారులు శుక్రవారం నాలుగు వారాల బిల్లులను విడుదల చేయడం జరిగిందన్నారు. ఉపాధి హామీ చట్ట ప్రకారం ప్రతి వారం బిల్లులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నెలలు గడిచినా బిల్లులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మిగిలిన రెండు వారాల పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని, పే స్లిప్‌లు క్రమం తప్పకుండా ప్రతి వారం ఇవ్వాలని, తీవ్ర ఎండలో పనిచేస్తున్న కూలీలు వడదెబ్బకు గురై ప్రాణాలో కోల్పోతున్నందున పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం, ఉపాధిలో తెచ్చిన కొత్త మార్పులు రద్దు చేయాలని, కూలీల అన్ని సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కూలీలకు పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి

**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌తోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని నెర్రపల్లి గ్రామంలో రూ.40లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంబోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని శక్తివంచన లేకుండ అభివృద్ధి చేస్తానని దీమావ్యక్తం చేశారు.రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్,ఎంపిపి కృపేష్,వైస్ ఎంపిపి ప్రతాప్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,గ్రామస్థులు తదితరులున్నారు.

## ఎల్లమ్మ స్టేజీ నాటకానికి విరాళం



**తలకొండపల్లి మే12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జీవిత చరిత్రపై స్టేజీ నాటకం నిర్వహించారు.దీనికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కళాకారులను ప్రోత్సహిస్తూ అంతరించిపోతున్న కలను మళ్లీ పూర్వవైభవం రావాలని తన ఫౌండేషన్ నుంచి 10వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాములు మల్లేష్,శ్రీను,మహేష్,రవి,రాఘవేందర్,విష్ణు,శ్రీశైలం, పాల్గొన్నారు.

## ఆడపడుచు వివాహానికి అండగా సర్పంచ్

**ఇబ్రహీంపట్నం, మే 12, ప్రభాతవార్త:**
ఆడపడుచు వివాహానికి అండగా మంచాల మండలం బండలేమూర్ గ్రామ సర్పంచ్ పాత్‌లోత్ మంగశ్రీనివాస్ నిలబడ్డారు.తమ గ్రామానికి చెందిన పాత్‌లోత్ తావుబుజ్జిల కుమార్తె సరిత వివాహానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తమ గ్రామంలో ప్రతి పేద ఆడపడుచు వివాహానికి అండగా ఉంటానని హామి ఇచ్చారు.కార్యక్రమంలో పాత్‌లోత్ తావు, నాయకులు లాలు నాయక్,పాండు,మోతి తదితరులున్నారు.

## ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో జీపీ భవనానికి శంకుస్థాపన



మర్రిపల్లిగూడలో పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మర్రిపల్లిగూడలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. మర్రిపల్లిగూడ గ్రామం ఎదులాబాద్ గ్రామపంచాయతీ నుంచి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడగా ఎస్‌సీ కమ్యూనిటీ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. జీపీకి నూతన భవనం నిర్మించాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడంతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.20లక్షలు కేటాయించారు. ఈమేరకు గ్రామంలోని మామిడిగుట్ట వద్ద ఉన్న ఖాళీస్థలంలో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మించేందుకు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలుగూరి మంగమ్మ, ఎంపిటిసి సభ్యురాలు కందుల సరళ, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డుసభ్యులు సాయికుమార్, ఆనంద్, లత, మంజుల, నాయకులు మద్ది రవిగౌడ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటిపైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలి



ఘట్‌కేసర్‌లో పైపులైన్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:**
మిషన్ భగీరథ నీటి పైపు లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని 6వ వార్డులో జరుగుతున్న మిషన్‌భగీరథ నిటిపైపు లైన్ మరమ్మత్తు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ శుక్రవారం పరిశీలించారు. శివారెడ్డిగూడలోని పలు బస్తీలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు బ్రూక్‌బాండ్‌కాలనీ వద్ద ఉన్న నీటి ట్యాంక్ నుంచి అదనంగా పైపులైన్ ఏర్పాటుకు పనులు చేపట్టారని ఆమె తెలిపారు. అధికారులు పనులను త్వరంగా పూర్తి చేసి రోడ్డుకు అంతరాయం లేకుండా ప్రజలకు ఇబ్బంది కల్గకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మిషన్ భగీరథ ఇంచార్జ్ దేవేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**-ఆర్థిక సహాయం అందించిన మనోహర్‌రెడ్డి**

దోమ.మే 12 ప్రభాతవార్త : విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని లింగన్‌పల్లి రెవెన్యూ గ్రామంలో గురువారం నాడు రాత్రి జరిగింది.ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోనిరాకొండ గ్రామానికి చెందిన పిల్లి చంద్రయ్య(34) గురువారం నాడు రాత్రి ఇంటి నుండి బయలు దేరినాడు.అదే రోజురాత్రి ఎనిమిది గంటల సమయములో లింగన్‌పల్లి రెవెన్యూ పరిదిలోని భూమి దోమ గ్రామానికి చెందిన మల్లేశం పొలము పక్కన విద్యుత్‌షాక్‌తో పడి మృతి చెందినాడు.ఈ విషయంపై శుక్రవారం నాడు మృతునిఅన్న వెంకటయ్య దోమ పోలిసులకు పిర్యాదు చేశాడు.మృతుడు చంద్రయ్యకు బార్య శీరిష,తొమ్మిది నెలల కొడుకు ఉన్నాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందించిన మనోహర్‌రెడ్డి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన చంద్రయ్య కుటుంబానికి శుక్రవారం నాడు డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి ఆర్థికసహాయం అందజేశారు.తాను అందుబాటులో లేనందున తన అనుచరుల ద్వారా తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి



సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేసిన టౌన్‌షిప్ మాజీ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్

**ఘట్‌కేసర్ రూరల్, మే 12, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ సద్భావన టౌన్‌షిప్‌లో పలు సమస్యలున్నాయని వాటి పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మహిపతి శ్రీనివాస్ రావు శుక్రవారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సద్భవన్ టౌన్‌షిప్‌లో నీటి సరఫరా లైన్లు పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయడం వ్ల లికేజీ సమస్యలున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ చిన్నభిన్యం అయ్యిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యుత్ సరాఫరా అందించే వైర్లు ధ్వంసమయ్యాయని తెలిపారు. అన్ని టవర్లలో టెర్రస్ నుండి లీకేజీలు అవుతున్నాయని, 19 టవర్లకు విద్యుత్ సరఫరా అందించడానికి కేబుల్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయడం లేదని తెలిపారు. లిఫ్టు సమస్యలున్నాయని, వీధి లైట్లు పనిచేయడం లేదని తదితర సమస్యల పరిష్కరానికి చొరవచూపాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలపాలి



కమలం పువ్వు గుర్తును వేస్తున్న బీజెపి నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 12,(ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లోని ప్రజలకు పూర్తి స్థాయిలో తెలియజేయాలని బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో గడపగడపకు బీజెపి గుండెల నిండా నరేంద్రమోది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి కమలం పువ్వు గుర్తు వేసి ప్రజలకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి కార్యకర్తలు పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, మురళి, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులను ప్రారంభించిన కౌన్సిలర్



పూడికతీత పనులను ప్రారంభించిన కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్

**కీసర,మే12,ప్రభాతవార్త:**
నాగారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో పెద్ద కప్పు నుండి చర్లపల్లి చెరువు వరకు ముందు జాగ్రత్త చర్యగా వర్షాకాలంలో ముంపుకు గురి కాకుండా పూడిక తీయడం పనులను శుక్రవారం ప్రారంభించడం జరిగింద ని కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్ తెలిపారు.మున్సిపల్ నిధులు సుమారు 5 లక్షల వరకు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు.

## బీమా చెక్కు పంపిణీ చేసిన ఎంపిటిసి



ఎక్స్‌గ్రేషియా చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్

**యాచారం, మే 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన బాయికడి రాకేష్ గత సంవత్సరం జనవరి 15న విద్యుద్ఘాతంతో మృతి చెందాడు. టిఎస్ఎస్‌పిడిసిఎల్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెకు ్కను శుక్రవారం గ్రామానికి చెందిన ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతిగౌడ్ భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద ప్రజలకు అండగా నిలిచే ఎంపిటిసి రాకేష్‌కు ఎక్స్‌గ్రేషియా మంజూరు కోసం సంబంధిత శాఖ ఏఈ, ఏడీఈ, డీఈ, సరూర్‌నగర్ ఎస్ఈ, సరి ్కల్ ఆఫీస్ అసిస్టెంట్ డిపార్టుమెంట్ జెఎవో ఇతర ఉన్నతాధికారులను సమన్వయం చేసుకుని భీమా పరిహారం మంజూరుకు కృషి చేశారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు ఎంపిటిసి లక్ష్మీపతిగౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఐకెపి ఏపీఎం సతీష్‌కు ఘన నివాళి



మౌనం పాటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎంపిపి, ఎంపీడీవో, అధికారులు, ఐకెపి సిబ్బంది

**యాచారం, మే 12 ప్రభాతవార్త**
ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందిన ఐకెపి ఎపిఎం సతీష్‌కు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొప్పు సుకన్యభాష, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎపిడి, ఐకెపి సిబ్బంది అందరూ కలిసి సతీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొప్పు సుకన్య భాషా మాట్లాడుతూ ఏపీఎం సతీష్ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం ఎంతో భాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

## అచ్చెన రాజును పరామర్శించిన క్యామ మల్లేష్

**యాచారం, మే 12 ప్రభాతవార్త :** అనారోగ్యంతో భాదపడుతున్న మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామానికి చెందిన అచ్చెన రాజు ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆసుపత్రిలో భాదితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా విగ్రహావిష్కరణ

-మూడు రోజుల బ్రహ్మోత్సవాలు ముగింపు

-సొంతంగా దేవాలయం నిర్మించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

-హాజరైన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి



తలకొండపల్లిలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



హాజరైన ప్రజలు,భక్తులు

**తలకొండపల్లి మే12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైనారు.దేవాలయం సమీపంలో యజ్ఞాలు పెద్ద ఎత్తున నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు.తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో తమ ఉప్పల ట్రస్ట్ నిధులతో సొంతంగా 2 కోట్ల రూపాయలతో వెచ్చించి తలకొండపల్లి గ్రామంలో ఉన్న పురాతన లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని పునః ప్రారంభించారు. దేవాలయంలో నూతనంగా విగ్రలక్ష్మీ నరసింహ స్వామి ఆంజనేయ స్వామి విగ్రహాలను ఏర్పాటు చేశారు.దేవాలయం సమీపంలోని శివలింగాన్ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారు.దేవాలయంలో కళ్యాణ మండపం భోజనం శాల తదితర అవసరాల నిమిత్తం భక్తులకు సొంతంగా నిధులు వెచ్చించి ఉప్పల వెంకటేష్ నిర్మించారు.శుక్రవారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముఖ్యఅతిథులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.వేద పండితులతో మంత్రాచోరణతో విగ్రహాలను ఆవిష్కరించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దంపతులు,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలజీ సింగ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఆమనగల్ సిఐ ఉపేందర్,తలకొండపల్లి ఎస్సై వెంకటేష్ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు జోగు రమేష్ ,సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి దంపతులు, సర్పంచ్‌లు రమేష్ యాదవ్,లక్ష్మణ్ నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ,మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి,మాజీ ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి,తలకొండపల్లి గ్రామస్థులు విటల్ నరసింహ,రవి ,బొజ్జ యాదయ్య,మనోహర్,జగదీశ్వర్,ఆంజనేయులు,నరసింహతో పాటు ఆయా గ్రామాల భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌లో నేడు టిడిపి మినీ మహానాడు

-విజయవంతం చేయాలి : కోఆర్డినేటర్ యాదిలాల్





విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్

**ఆమనగల్లు, మే12, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థాయి టీడీపీ మినీ మహానాడును నేడు శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. మినీ మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో టీడీపీ మినీ మహానాడును నిర్వహిస్తుందని చెప్పారు. అందులో భాగంగానే కొల్హాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్ హాలులో మినీ మహానాడును పార్టీ రాష్ట్ర అధిష్టానం ఏర్పాటు చేసిందని, మహానాడుకు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరౌతున్నట్లు యాదిలాల్ తెలిపారు. రాష్ట్రంలో జరిగిన మినీ మహానాడులకు ప్రజలు, పార్టీ శ్రేణుల నుండి విశేష స్పందన లభిస్తున్నాయని, మహానాడుల కార్యక్రమాలు పార్టీ శ్రేణులను ఉత్తేజితులను చేస్తున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, రానున్న ఎన్నికలలో అనుసరించవలసిన విధానాలపై చర్చలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెళ్ళడం, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల నిర్వహణ తీరు వంటి వాటిపై చర్చలు ఉండనున్నట్లు యాదిలాల్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ, మినీ మహానాడులకు వస్తున్న స్పందనలు అందుకు నిదర్శనమన్నారు. కొల్హాపూర్ మినీ మహానాడుకు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని టీడీపీ శ్రేణులు తరలిరావాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కాలె మల్లయ్య, కండె భాస్కర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, చలిచీమల పెంటయ్య, పూసలి వెంకటేశ్, ఎంగలి వేణుమూర్తి, పంచాక్షరి, అర్థం నర్సింహ్మ పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్ వైస్ ఎంపిపిగా శ్రావణ్‌గౌడ్ ఎన్నిక



వైస్ఎంపీపీ శ్రావణ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్,మే 12ప్రభాతవార్త** బొంరాస్‌పేట్ మండల వైస్ ఎంపీపీగా బొంరాస్‌పేట్ ఎంపీటీసీ శ్రావణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పాండునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక ఉపాధ్యక్ష ఎన్నిక సమావేశానికి జిల్లా డీపీఓ తరుణ్‌కుమార్ హాజరైయ్యారు.సమావేశానికి మండలంలోని 11 మంది ఎంపీటీసీలు హాజరుకాగా డీపీఓ సమక్షంలో వైస్ ఎంపీపీ ప్రత్యేక ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు.వైస్ ఎంపీపీగా శ్రావణ్‌గౌడ్ పేరును రేగడిమైలారం ఎంపీటీసీ జగదీశ్వర్ ప్రతిపాదించగా తుంకిమెట్ల ఎంపీటీసీ తిరుపతయ్య బలపరిచారు.ఈ క్రమంలో శ్రవణ్‌గౌడ్‌కు మద్దతుగా 11 మంది ఎంపీటీసీలు మద్దతు తెలుపడంతో మండల వైస్ ఎంపీపీగా శ్రావణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిపిఓ ప్రకటించారు.అనంతరం ఆయనకు ఎన్నికైన ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.ఇదిలావుండగా ఇదివరకు వైస్ఎంపీపీగా కొనసాగిన సుదర్శన్‌రెడ్డి వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ ఎన్నికను నిర్వహించారు. కాగా మండల వైస్ ఎంపీపీగా ఎన్నికైనా శ్రావణ్‌గౌడ్‌ను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ హేమీభాయి,పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి,కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మహేందర్‌రెడ్డి,సర్పంచ్‌లు చాంద్‌పాషా, దుద్యాల ఎంపీటీసీ ఎల్లప్ప,బీఆర్ఎస్ నాయకులు నరేష్‌గౌడ్,మడిగె శ్రీనివాస్, ఎఫ్ఎస్ సలాం తదితరులు పూలమాలలు,శాలువాలతో సన్మానిస్తు అభినందించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనార్థన్‌చారిని పరామర్శించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



జనార్ధన్‌చారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొత్తూర్, మే 12, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక సంఘం పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ కమ్మరి జయమ్మ భర్త కమ్మరి జనార్దన్‌చారి కొద్ది రోజుల క్రితం హృదయ సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరగా ఆయనకు వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. అనంతరం ఆయన ఇటీవలే ఇంటికి తిరిగి రావడంతో ఆయన నివసానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గురువారం సాయంత్రం కొత్తూర్ పురపాలిక చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్‌తో కలిసి వచ్చి పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ద వహించి జాగ్రత్తగా ఉండాలని, ఎక్కువగా ఒత్తిడికి గురి కావద్దన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేంద్రగౌడ్, కౌన్సిలర్ ప్రసన్నలతయాదయ్య, రవినాయక్, శ్రవణ్‌కుమార్‌యాదవ్, సిటీ కేబుల్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల డిమాండ్‌లను పరిష్కరించాలి

**కొడంగల్,మే 12ప్రభాతవార్త** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్‌ల పరిష్కరానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రేస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు వారు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్బంగా కాంగ్రేస్ నాయకులు సంజీవ్‌రెడ్డి,కొడంగల్ నయ్యూం,ఆనందర్‌రెడ్డి,యువప కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,సర్పంచ్ బాల్‌రెడ్డిలు మాట్లాడుతు గతకొన్ని రోజులుగా సమస్యల పరిస్కారం కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మే చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు.న్యాయమైన వారి డిమాండ్‌ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని కోరారు.



సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రేస్ నాయకులు

## ప్లాట్‌ను ఆక్రమిస్తున్నారని బాధితురాలు ఆందోళన

-ప్రైవేట్ స్థలంలో కార్యదర్శి బోర్డు ఏర్పాటుపై ధర్నా



ఘణాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం మెట్లపై బైఠాయించి ధర్నా చేస్తున్న బాధితురాలు ఉషారాణి

**ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త:** చట్టప్రకారం కొనుగోలు చేసిన తమ స్థలంలో గ్రామపంచాయతీ బోర్డు ఏర్పాటు చేయడాన్ని నిరశిస్తూ ఓభాధితురాలు ధర్నాకు దిగిన సంఘటన ఘట్‌కేసర్ మండలంలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బాధితురాలు బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. గ్రామకార్యదర్శి తమ ప్లాట్‌లో ఏలాంటి సమాచారం ఇవ్వకుండా పంచాయతీ ఖాళీ స్థలం అంటూ బోర్డు ఏర్పాటు చేయడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఘణాపూర్ సర్వేనంబర్ 1134లో బోడుప్పల్‌కు చెందిన ఎంఈ.ఉషారాణి 1991 డిసెంబర్‌లో 57 నంబర్ కల్గిన ప్లాట్‌ను తాను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఘణాపూర్‌కు చెందిన యాజమానులు అమ్మిన పట్టాభూమిలో ఎదులాబాద్‌కు చెందిన కానుగంటి సుదర్శన్ జీపీఏ హక్కుతో లేఔట్ చేసి ప్లాట్లు విక్రయించగా తాను 57 నంబర్ 266 గజాల స్థలాన్ని కొనుగోలు చేశానని ఆమె పేర్కొన్నారు. తన స్థలంలో కొందరు పునాధి తీసి గోడ నిర్మించి ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వచ్చి తన దస్తావేజులతో పాటు స్థలాన్ని పరిశీలించి వెళ్లారని తెలిపారు. చట్టప్రకారం తన స్థలానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్లు ఉన్నాయని ఘణాపూర్‌కు చెందిన నాయకులు, రియల్టర్లు వారికి ప్లాట్ విక్రయించాలని తనపై ఒత్తిడి తెచ్చారని లేకుంటే మీకు ప్లాట్ దక్కదని బెదిరింపులకు పాల్పడుతారని ఆమె వాపోయారు. గ్రామపంచాయతీ కార్యదర్శి తనకు చెందిన 57 ప్లాట్‌లో ఏలాంటి అధికారం లేకుండా జీపీకి చెందిన ఖాళీ స్థలం అంటూ బోర్డు పెట్టారని ఆమె తెలిపారు. ఈమేరకు బాధితురాలు ఉషారాణి గ్రామకార్యదర్శి శశికుమార్‌ను కలిసి తమ ప్లాట్ దస్తావేజులను అందజేసి తన స్థలం సామాజిక స్థలం కాదని డబ్బులు పెట్టి కొన్నానని తెలిపారు. తన కూతుళ్ల పెళ్లిల్ల కోసం ప్లాట్ కొన్నామని ఇప్పుడు అమ్ముకోవడానికి వస్తే గ్రామపంచాయతీ నుంచి అడ్డంకులు సృష్టించడం తగదని ఆమె ఆవేదన చేశారు. ఈవిషయమై కార్యదర్శిని వివరణ కోరగా పంచాయతీ కార్యాలయంలో ఉన్న సర్వేనంబర్ 1134 లేఔట్‌లో ఓపెన్‌లాండ్ అని ఉందని అక్కడ 57 నంబర్ ప్లాట్ కనిపించడం లేదన్నారు. ఈప్లాట్‌కు సంబంధించిన అన్ని దస్తావేజులు, రికార్డులు పరిశీలించి విచారణ జరుపుతున్నామని ఆయన తెలిపారు. పంచాయతీలో డబ్బులు లేక వెంచర్లలోని పార్కు, సామాజిక స్థలాలలో బోర్డులు ఏర్పాటు చేయలేకపోయామని ఆయన పేర్కొన్నారు.

## ధాన్యం సెంటర్‌ను సందర్శించిన ఎంపిపి

-వడ్లు కొనుగోలు చేయకపోవడంపై అధికారులపై ఎంపిపి ఆగ్రహం



అంకుశాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడుతున్న ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 12, ప్రభాతవార్త:** అంకుశాపూర్‌లో రైతుల నుండి గత నెలరోజులుగా వరి ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మండలంలోని అంకుశాపూర్‌లోని రైతుల వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ శుక్రవారం సందర్శించారు. గత నెల రోజుల నుండి వడ్ల కొనుగోలు కేంద్రానికి అధికారులు రావడం లేదని వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. వడ్ల కొనుగోలుకు అధికారులు రావడం లేదని, వడ్ల తేమను పరిశీలించడం లేదని అన్నారు. వడ్ల కొనుగోలుకు టోకేన్ ఇవ్వలేదని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నట్లు రైతులు వాపోయారు. ఎంపీపీ సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే వడ్లు కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి, నాయకులు పిట్టల రాజు ముదిరాజ్, కొమ్మిడి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నరాయిని చెరువు పనులు ప్రారంభం



అన్నరాయిని చెరువు పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,మే12,ప్రభాతవార్తః** నాగారం మున్సిపల్ పరిధిలో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా అన్నరాయని చెరువు పనులను శుక్రవారం చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు.అన్నరాయిని చెరువు నుండి రాంపల్లి చెరువు వరకు నాలాను హిటాచితో శుభ్రపరుచుటకు పనులను ప్రారంభించినట్లు చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,మున్సిపల్ డిప్యూటి ఇంజనీర్ సుదర్శన్,రఘు,సానిటరి ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి,కౌన్సిలర్లు, ఎన్విరల్ మెంటల్ ఇంజనీర్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి క్రీడాకప్ పోటీలకు దరఖాస్తు చేసుకోండి

-ఎంపిడిఓ ఉమాదేవి

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :** 2023 స్వత్సరానికిగాను పూడూరు మండల కేంద్రంలో ఈనెల 15,16,17వ తేదీలలో నిర్వహించే ముఖ్యమంత్రి క్రీడాకప్ పోటీలకు ఆసక్తిగల 18నుండి36 సంవత్సరాల మధ్య వయస్సు క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ఉమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల స్థాయిలో పుడ్‌బాల్,వాలీబాల్,కబడీ,ఖోఖో,హైజంప్,లాంగ్‌జంప్ వంటి క్రీడా పోటీలు ఉంటాయని వివరించారు.ఆసక్తిగల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా,పురుష క్రీడాకారులు ఈనెల 14వ తేదీ,ఆదివారం సాయంత్రంలోపు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని,ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

## ఎన్కెపల్లిలో ఘనంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



పూడూరు మండలం ఎన్కెపల్లిలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న ఎంపిటిసి సురేందర్,నాయకులు వేణు,గంగాధర్‌గౌడ్ తదితరులు

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :** పూడూరు మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో శుక్రవారం పలు దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ధ్వజస్తంభం,బొడ్రాయి పున: ప్రతిష్ఠ,నవగ్రహ ప్రతిష్ఠ,గ్రామంలో పున: నిర్మించిన మైసమ్మ, ఊరడమ్మ,ఈదమ్మ దేవాలయాల్లో ఆదివారం జరిగే దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా మొదటిరోజు భక్తులు భారీ ఎత్తున పాల్గొని,ఊరేగింపు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్బంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనజా వేణుగోపాల్,మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు, ఎంపిటిసి సురేందర్ ముదిరాజ్,వివిధ పార్టీల నాయకులు వేణుగోపాల్,నరేందర్,గంగాధర్‌గౌడ్,సీతారాములు,చిన్న భీమయ్య,నర్సింలు,సుభాని,పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## వెంకటయ్యకు దళితరత్న అవార్డు రావడం అభినందనీయం

**పూడూరు, మే 12, ప్రభాతవార్త :** మారుమూల గ్రామానికి చెందిన వెంకటయ్యకు దళితరత్న ఆవార్డు రావడం అభినందనీయమని సర్పంచ్ ఉదాన్‌రావు బుచ్చన్న యాదవ్ పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దళితరత్న అవార్డు గ్రహీత వెంకటయ్యను శుక్రవారం పూడూరు మండలంలోని దేవనోనిగూడలో వివిధ గ్రామాల నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా, ప్రజా సేవలో భాగంగా విద్యా,వైద్యం,సామాజిక రంగంలో ప్రజలను చైతన్య వంతులను చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డులకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వెంకటయ్య ఎంపికవ్వడం సంతోషకరమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెన్‌గోముల్ అంబేద్కర్ సంఘం నాయకులు మల్లేశం, జంగయ్య,మనోహర్,క్రిష్ణ,మల్లేష్,నర్సింలు,రమేష్,రవి,నందు, నవీన్,శేఖర్,రాజు తదితరులు పాల్గొన్నారు.



వెంకటయ్యను సన్మానిస్తున్న సర్పంచ్ బుచ్చన్న యాదవ్ తదితరులు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, మే 12 ప్రభాతవార్త** ఆలయాల అభివృద్దికి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయ ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శివాలయం నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చౌదర్‌పల్లిలో ఎంత పెద్ద శివాలయాన్ని నిర్మించడం అభినందించాల్సిన విషయమని కొనియాడారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక పండుగలు ఎక్కువగా జరుపుతున్నారని గుర్తుచేశారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలన్నారు. శుక్రవారంలో శివాలయం ప్రతిష్టా మహోత్సవాలు ముగిశాయి. ఆఖరి రోజున ధ్వజస్తంభ ప్రతిష్టా ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం ఆలయ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల నర్సింహ, ఎంపిటిసి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బిజెపి నాయకులు జుట్టు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్టను దర్శించుకున్న ఎంపిపి ఇందిర



కీసరగుట్ట స్వామి సేవలో ఎంపిపి ఇందిర

**కీసర,మే12,ప్రభాతవార్తః** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు.వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలు అందజేసి తీర్ధ ప్రసాదాలు అందజేసి ఘనంగా ఆశీర్వచనము అందజేశారు.

## 700కిలోమీటర్లకు చేరిన భట్టి విక్రమార్క పాదయాత్ర

-కేక్ కట్ చేయించిన నాయకులు



నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న భట్టి విక్రమార్క

**శంషాబాద్ మే12,ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేపట్టి 700 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా శంషాబాద్ శివారులలో ఆయన చేత పార్టీ నాయకులు కేక్ కట్ చేయించారు.పీపుల్స్ మార్చ్ హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం రామాంజపురం సమీపంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదరినశ బుర్ర జ్ఞానేశ్వర్ యాదవ్ శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సమక్షంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ రెడ్డి,పిసిసి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్,చిలుకమరి మహేందర్,గుంటి ప్రవీణ్ కుమార్,అయ్యవారి శ్రీరాములు,శ్రీధర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలను పరిశీలించిన సిపీఓ నిరంజన్‌రావ్



పంట కోత ప్రయోగాలను పరిశీలిస్తున్న సిపీఓ

**కొడంగల్,మే 12ప్రభాతవార్త** కొడంగల్ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఊరడి చిన్న నర్సిములు పొలంలో జరిగిన వరి పంట కొత ప్రయోగంలో సిపీఓ నిరంజన్‌రవ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పంట కొత ప్రయోగం ద్వారా పంట దిగుబడి అంచనా వేయవచ్చని తెలిపారు.5'5 మీటర్ల ప్లాట్‌లో జరిగిన ప్రయోగంలో ఊరడి చిన్న నర్సిములు పొలంలో 20 కిలోలకు 710 కిలో గ్రాములు,ఊరడి నడిపి నర్సిములు పొలంలో 10 కిలోలకు 480 గ్రాములు దిగుబడి వచ్చినట్లు పేర్కొన్నారు.ప్రస్తుత యాసంగికి పోయిన సంవత్సరం యాసంగికి దిగుబడి 20 నుంచి 25శాతం తగ్గినట్లుగా గుర్తించినట్లు తెలిపారు.అధిక దిగుబడుల కోసం నేల అనుకూలతలు బట్టి వ్యవసాయాధికారుల సూచనలు,సలహాలు పాటించి సరైన రకాలను సాగు చేయాలని సూచించారు.కార్యక్రమంలో తాండూర్ డివిజన్ ఉప గణాంకాధికారి రాములు ,మండల ప్రణాళిక గణాంక అధికారి రాజేందర్‌రెడ్డిలతో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 15న మండలంలో వివిధ రకాల ఆటల పోటీలు

**మొయినాబాద్,మే 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రాల్లో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నారని, మొయినాబాద్ మండల తరుపున మండల ఎంపీపీ నక్షత్రం జేవంత్, అధ్యక్షతన ఆటల పోటీలు నిర్వహిస్తారని మండల ఎంపీడివో సంధ్య తెలిపారు, ఈ ఆటల పోటీలు, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య చేతుల మీదుగా మే 15న మండలంలోని చందానగర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని క్రీడా ప్రాంగణములో మండల ప్రజా ప్రారంభోత్సవం చేయనున్నట్లు మండల ఎంపీపీ నక్షత్రం జేవంత్ అధ్యక్షతన ఆటల పోటీలు జరుగుతాయని మండల పరిషత్, అభివృద్ధి అధికారిణి సంధ్య ఓ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్బంగా వారు వార్త పత్రికతో మాట్లాడుతూ దేశంలో ఏక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ యువకుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, వివిధ రకాల ఆటలపోటీలకు శ్రీకారం చుట్టారని తెలిపారు, ఇంత చక్కటి అవకాశాన్ని మండలంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, మే 15 నుండి 17వ తేది వరకు మూడు రోజుల పాటు ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు, ఈ ఆటల పోటీల్లో పాల్గొనెందుకు కనీస వయస్సు 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల వరకు ఉండాలని గుర్తుచేశారు, మండల స్థాయిలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించిన యువతి యువకులను జిల్లా స్థాయి, ఆటలపోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు ఈ ఆటల పోటీలను సద్వినియోగం చేసుకొవాలని తెలుపుతూ, ఆసక్తి కలిగిన యువతి, యువకులు, ఆధార్ కార్డు జిరాక్స్, ప్రతులతో వారి పేర్లను గ్రామ పంచాయితి కార్యాదర్శులకు ఇవ్వాల్సిందిగా కోరారు, ఆసక్తి కలిగిన యువతి యువకులు వారి,వారి టీమ్‌లను ఏర్పాటుచేసుకోని, వాటటి యొక్క వివరాలను పూర్తి సమాచారాన్ని, ముందుగానే తెలియజేయాలని కోరారు, మండల స్థాయిలో ఆడి గెలిచిన వారిని జిల్లా స్థాయిలో తిరిగి పోటీలు ఉంటాయని తెలిపారు, జిల్లా స్థాయి పోటీలు, మే 22, 2023 నుండి 24వ తేది వరకు జరుగుతాయని అన్నారు, మండల స్థాయిలో ఏర్పాటుచేసేటువంటి ఆటల పోటీలు, పుట్‌బాల్, పురుషులకు మాత్రమే , అతిలెటిక్స్, కబ్బడి, ఖో,ఖో, వాలీబాల్ పోటీలు స్త్రీ, పురుషులకు వేరు,వేరుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.